www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 16 అక్టోబర్ 2023

5

తిరుపతి



జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు



ప్రజాశక్తి - క్యాంపస్: తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆదివారం జరిగిన జిల్లాస్థాయి స్కూల్ గేమ్ రోల్‌బాల్, స్కేటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లాలోని క్రీడాకారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. స్కూల్ గేమ్ సెక్రటరీ విజయ్ కుమారి రోల్‌బాల్, స్కేటింగ్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోల్‌బాల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జి.ప్రతాప్, సెక్రెటరీ అనిల్ కుమార్‌రెడ్డి, జిల్లా స్కేటింగ్, రోల్‌బాల్ కోచ్ విజి.ప్రేమనాధ్, మాజీ స్కూల్‌గేమ్ సెక్రెటరీ బాబు, పీఈటీలు శ్రీమన్ నారాయణరెడ్డి, శ్రీధర్, రూప్ కుమార్, గణేష్, ఇతర కోచ్‌లు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

తిరుచ్చిపై శ్రీ మలయప్ప దర్శనం

ప్రజాశక్తి- తిరుమల

శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారు ఉదయం బంగారు తిరుచ్చిపై తిరుమల ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు. ఆలయ అర్చకులు కంకణభట్టారుడిగా టిటిడి ఈవో ధర్మారెడ్డికి మణికట్టుకు కంకణం ధరించారు. ఉత్సవాలు నిర్విఘ్నంగా నిర్వహించేలా కటాక్షించాలని ప్రార్థించారు. కార్యక్రమంలో బోర్డు మెంబర్ సుబ్బరాజు, పారుపత్తేదార్ ఉమామహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దశేష వాహనంపై పరమపద వైకుంఠనాథుడు



శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటిరోజైన ఆదివారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారు పరమపద వైకుంఠనాథుని అలంకారంలో ఏడుతలల పెద్ద శేషవాహనం తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. శ్రీవారికి తన పడగనీడతో స్వామివారిని సేవిస్తూ పాన్పుగా దాస్యభక్తిని చాటుతున్నాడు. ఆదిశేషుడు శ్రీహరి మిక్కిలి సన్నిహితుడు. రామావతారంలో లక్ష్మణుడు, ద్వాపరంలో బలరాముడుగా శ్రీమన్నారాయణుడికి మిక్కిలి సన్నిహితంగా ఉన్నవాడు శేషుడు. ఈయన శ్రీభూదేవి సహితుడైన శ్రీవేంకటేశ్వరుని వహిస్తూ తొలిరోజు భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనాలపై స్వామివారు కనువిందు చేయనున్నారు. ఈ వాహన సేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, పలువురు బోర్డు సభ్యులు, జెఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్‌ఓ నరసింహకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో

14 రాష్ట్రాల నుంచి కళాకారులు

స్థానిక కోలాటం, భజన బృందాలకు ప్రాధాన్యం: టిటిడి జెఈవో



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టీటీడీ జెఈవో సదా భార్గవి

ప్రజాశక్తి- తిరుమల: శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో 14 రాష్ట్రాల నుండి కళాకారులు విచ్చేసి వాహనసేవల్లో ప్రదర్శనలిచ్చేందుకు ఏర్పాట్లు చేపట్టామని టీటీడీ జెఈవో సదా భార్గవి తెలిపారు. బ్రహ్మోత్సవాల మొదటిరోజు ఆదివారం తిరుమల అన్నమయ్య భవనంలో జెఈవో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జెఈవో మాట్లాడుతూ సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో కళాప్రదర్శనలకు కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఉన్నతస్థాయి అధికారులు, స్థానిక భక్తులతోపాటు అమెరికా నుండి కూడా భక్తులు అభినందనలు తెలియజేశారని చెప్పారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో మరింతగా భక్తులను ఆకట్టుకునేలా కళారూపాలను ఎంపిక చేశామన్నారు. కళాబందాల ప్రదర్శన వీడియోలను ముందుగానే తెప్పించుకుని పరిశీలించి ఎంపిక చేసినట్టు చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, ఒడిశా, అస్సాం, మధ్యప్రదేశ్, గుజరాత్, హర్యానా, పశ్చిమబెంగాళ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, మణిపూర్ తదితర రాష్ట్రాల నుండి కళాబందాలు వస్తున్నట్టు జెఈవో తెలిపారు. ఆయా రాష్ట్రాలకు చెందిన సంప్రదాయ నత్యంతో పాటు జానపద నత్యాలు, స్థానికులైన తిరుమలలోని బాలాజీనగర్, తిరుపతికి చెందిన పలు కళాబందాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలియజేశారు. బ్రహోత్సవాల్లో మొదటిరోజు ఆంధ్రప్రదేశ్, రెండోరోజు కర్ణాటక, మూడోరోజు తమిళనాడు, నాలుగోరోజు తెలంగాణ, ఐదోరోజైన గరుడసేవనాడు అన్ని రాష్ట్రాల కళాబందాలు, మిగతారోజుల్లో కొన్ని రాష్ట్రాలు కలిపి కళాప్రదర్శనలు ఉంటాయని వివరించారు. టీటీడీకి చెందిన ఎస్వీ సంగీత, నత్యకళాశాల విద్యార్థులు ఉదయం, రాత్రి వాహనసేవల్లో సంప్రదాయ నత్యాన్ని ప్రదర్శిస్తారని తెలిపారు. వీరితోపాటు ఎస్వీ బాలమందిరం విద్యార్థులు కోలాటం, బర్డ్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ల బందం వేషధారణ ఉంటాయన్నారు. వాహన సేవలతోపాటు తిరుమలలోని ఆస్థానమండపం, నాదనీరాజనం, తిరుపతిలోని మహతి కళాక్షేత్రం, అన్నమాచార్య కళామందిరం, రామచంద్ర పుష్కరిణి వేదికలపై సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో హిందూ ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజగోపాల్, హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యదర్శి శ్రీనివాసులు, దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనంద తీర్థాచార్యులు, ఏఈవో శీరాములు, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ, అర్చక శిక్షణ కో-ఆర్డినేటర్ హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

గ్లోబల్ 'వాక్ ఫర్ ఫ్రీడం' ర్యాలీ



ప్రజాశక్తి- తిరుపతి సిటి: మానవ అక్రమ రవాణాను అరికట్టదాం.. అంటూ గ్లోబల్ వాక్ ఫర్ ఫ్రీడం పేరుతో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఆధునిక కాలంలో బానిసత్వానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా 50దేశాల్లో 500 ప్రాంతాల్లోను, భారతదేశంలో 100కు పైగా ఇతర ప్రాంతాల్లోనూ ఏకకాలంలో పెద్దఎత్తున నిర్వహించిన వాక్‌లో వేలాది మంది హజరయ్యారు. మానవ అక్రమరవాణా గురించి చైతన్యాన్ని పెంచేందుకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నిర్వహించిన ర్యాలీనుద్దేశించి ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడారు. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (2022) నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 49.6 మిలియన్ మంది ప్రజలు లైంగికంగా, శ్రమపరంగా, అవయవాలు, పిల్లల్ని అమ్మడం, బలవంతపు పెళ్ళిళ్ళు, ఇంట్లో దాస్యం వంటి రకరకాల దోపిడీలో చిక్కుకుని ఉన్నారని తెలిపారు. అంటే, ప్రపంచవ్యాప్తంగా ప్రతి 150 మందిలో ఒకరు బానిసత్వంలో వున్నారన్నారు. క్రైమ్ ఇన్ ఇండియా, నేషనల్ రికార్డ్స్ బ్యూరో (2021) నివేదిక ప్రకారం భారతదేశంలో 2021లో ప్రతి రోజూ 8 మంది పిల్లలు అక్రమ రవాణాకి గురయ్యారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో, ఇటుక బడ్డీలు, ఫ్యాక్టరీలు, దుకాణాలు, ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లు, రెస్టారెంట్లు, మెకానిక్ షెడ్లు, హోటళ్ళలో బాలకార్మికులుగా చిక్కుబడిపోయిన 1013 మంది పిల్లల్ని విజయవంతంగా రక్షించారని, 'ఆపరేషన్ స్వేచ్ఛ' కింద యాంటి-హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లు, క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్టుమెంట్, ఎన్‌జిఒలు కలిసి ఈ ఏడాది ఫిబ్రవరి, జులై నెలల్లో చేసిన కషి వల్ల వీళ్ళని రక్షించగలిగారని గుర్తు చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మానవ అక్రమరవాణాను అరికట్టేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, మధు, ఎన్‌జిఒ డైరెక్టర్ థియో స్టీపెన్స్, మహిళలు, యువత పాల్గొన్నారు.

అష్టావధానుల కంటే మహిళలు ఘనులు

మహిళా సాధికారతకు బాలికలను చైతన్యవంతులు చేయాలి
యుటిఎఫ్ మహిళా రాష్ట్ర సదస్సుల్లో వక్తలు

ప్రజాశక్తి- తిరుపతి సిటి



వేదికపై మాట్లాడుతున్న ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం దావలె

అష్టావదానుల కంటే మహిళలు ఘనులని ప్రొఫెసరు కొలకలూరి మధుజ్యోతి పేర్కొన్నారు. ఎస్‌టిఎఫ్ఐ పిలుపు మేరకు యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తిరుచానూరు రోడ్డులోని తాజ్‌హోటల్ ఎదురుగా ఉన్న అశోక్ కన్వెన్షన్ హాల్‌లో మహిళా కన్వెన్షన్ ఆదివారం యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కుసుమ కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం దావలె మాట్లాడుతూ అష్టావదానులు ఓ సభలో వచ్చే ప్రశ్నలకు మాత్రమే సమాదానాలు ఇస్తారని, కానీ మహిళలు ఇంటి పని, వంట పని, పిల్లల పోషణ, భర్త, అత్తమామల ఆలనపాలన, వ్యక్తిగత పనులుతో పాటు బయట ఉద్యోగాలు, కార్యాలయాల్లో పని ఒత్తిడి, స్నేహితులకు సహకారం, ఇలా నిత్యం ఒత్తిడితో సవాసం చేస్తూ కూడా అనేక పనుల్లో పాలుపంచుకుంటారని ఇది మహిళలకు ప్రతి రోజు ఎదరయ్యే సవాళ్లే అని, అలాంటి వారు అష్టావదానులకంటే ఘనులే అని ఉద్ఘటించారు. ప్రొఫెసరు కొలకలూరి మధుజ్యోతి మాట్లాడుతూ ఉపాధ్యాయురాలు జీవితాన్ని పర్సనల్, ప్రొఫెసనల్ రెండు బాగాలుగా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రొఫెసనల్ లైఫ్‌లో పర్సనల్ లైఫ్ విషయాలను చర్చించకుడదని, అప్పడే వారికి ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. ప్రతి ఒకరికి బలాలు బలహీనతలు ఉంటాయి, వాటిని గుర్తెరికి నడుచుకోవాలన్నారు. స్త్రీలు నగలు, చీరలు, మేకప్‌లపై ఆశతోనే జీవిస్తారని చెడ్డపేరు ఉందని, దాన్ని అధిక మించి గురజాడ అన్న విధంగా ఆధునిక మహిళా చరిత్ర సృష్టించగలదని నిరూపించాలని పిలుపునిచ్చారు. ఎస్‌టిఎఫ్ఐ నాయకురాలు అరుణకుమారి మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగం మూలమని, అలాంటి రాజ్యాంగాన్ని కూడా పరిరక్షించుకోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. అందుకు నేడు కేంద్ర, రాష్ట్రాల్లో ఉన్న పాలకుల తీరే కారణమన్నారు. సనాతన ధర్మం పేరుతో మహిళలను అణగదొక్కేందుకు పూనుకున్నారని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల కూడా మహిళలకు అమలు చేయడం లేదన్నారు. ఇటీవల పార్లమెంట్ కొత్త భవనంలో ఆమోదించిన మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును బిజెపి- ఆర్‌ఎస్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 2024 ఎన్నికల నుంచే అమలు చేయాలని డిమాండు చేశారు. మహిళలకు అనేక చట్టాలు తెచ్చారని, కానీ వాటను అమల్లోకి మాత్రం తీసుకురావడం లేదన్నారు. మహిళా చట్టాలను పాలకులు అమలు చేయాలని సదస్సుల్లో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అందుకు సభ్యులు ఏకగ్రీవంగా అంగీకరించారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ ఆడవారికి ఆడవారే శత్రువు అంటున్నారని, కానీ ఆడ వారికి వంటిల్లే శత్రువు అని అన్నారు. మహిళలు ఇంటిపనికే పరిమితం అయితే సమాజంలోని పరిస్థితులపై ఎప్పడు చైతన్యవంతులవుతారని, నాయకత్వ లక్షణాలు ఎలా మెరుగు పరుచుకుంటారని ప్రశ్నించారు. ఈ సమాజంలోని అసమానతలను ప్రశ్నించకపోతే సమానత్వాన్ని సాధించలేమన్నారు. ప్రభుత్వ సంస్థలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేటర్ సంస్థలు అప్పనంగా అప్పగించేస్తున్నాయని అన్నారు. హిందూమతం, సనాతన ధర్మం గొప్పదని చెబుతారు మరీ సమానత్వం ఎందుకు చూపరని మోడి ప్రభుత్వాన్ని నిలదీశారు. హిందుత్వం పేరుతో బిజెపి- ఆర్‌ఎస్ఎస్ ప్రభుత్వం ముస్లింలను శత్రువులుగా చూస్తోందని, వారు పూజించే తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామికి ఇద్దరు భార్యలు ఉన్నారని, అందులో ఒకరు పద్మావతి హిందువు, బీబీనాంచారి ముస్లిం అన్న సంగతి తెలియదా అని ప్రశ్నించారు. మీరు పూజించే దేవుళ్లకే లేని భేదాలు మీకెందుకని ధ్వజమెత్తారు. మతం, సనాతన ధర్మం పేరుతో మహిళలను వంటింటికే పరిమితం చేయాలని మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. దీన్ని మహిళలోకం తీవ్రంగా వ్యతిరేకించి, ఎదుర్కోవాలని, మహిళలను కనీసం మనిషిగా కూడా పరిగణించిన బిజెపి- ఆర్‌ఎస్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయురాలు వారి వద్ద చదువుకునే బాలికలు వాస్తవాలు తెలియజేయాలని, సనాతన ధర్మం పేరుతో మహిళలకు జరుగుతున్న నష్టాలను వివరించి, చైతన్యవంతులను చేయాలని, అపుపడు భవిష్యత్తు తరాలు మహిళా సాధికారితను సాధించగలవని సూచించారు. ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఏం.సంయుక్త మాట్లాడుతూ మహిళలు ఉద్యమంలోకి రావడం ద్వారానే సమస్యలు పరిష్కరించ బడతాయని తెలిపారు. నిరంతరం సమాజంలో జరుగుతున్న విషయాలను అధ్యయనం చేయాలని కోరారు. స్వాతంత్ర ఉద్యమంలోను, సాయుధ తెలంగాణ పోరాటంలో మహిళలు ఎక్కువ మంది పాల్గొనడం ద్వారానే ఉద్యమం విజయం సాధించిందని తెలిపారు. వ్యవసాయ నల్లచట్టాలు వెనక్కి తీసుకోవడంలో మహిళలు కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చేసే పోరాటంలో మహిళా ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ నిర్మాణ కర్తవ్యాలను ప్రవేశపెట్టారు. జాతీయ కార్యదర్శి యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు కన్వెన్షన్‌ని ప్రారంభించారు. తిరుపతి జిల్లా యూటీఎఫ్ జిల్లా సహధ్యక్షులు బి.శ్రీదేవి ముందుగా వక్తలను వేదిక మీదకు ఆహ్వానించారు. ఈ కన్వెన్షన్‌లో మహిళా రక్షణ చట్టాన్ని పాలకులు చిత్తశుద్ధితో అమలు చేయాలని, సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని, మహిళలు పనిచేసే ప్రదేశాల్లో రెస్టురూమ్‌లు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఆధ్వర్యంలో తాలూకా, జిల్లా స్థాయిలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఏర్పాటు చేయాలని, మహిళా ఉపాధ్యాయులకు ఆదాయ పన్ను పరిమితిని 7లక్షలకు పెంచాలని, మహిళా ఉపాధ్యాయులకు రెండు సంవత్సరాలు చైల్డ్‌కేర్ లీవ్ మంజూరు చేయాలని, భర్తకు ఉద్యోగం లేనప్పుడు మహిళ ఉపాధ్యాయులపై ఆధారపడిన అత్తమామను కూడా డిపెండెంట్‌గా చేర్చాలని, ఏ స్థాయిలోనూ మహిళల పట్ల వివక్ష ఉండకూడదని, అలా వివక్షతో కూడినటువంటి ప్రకటన వెంటనే రద్దు చేయాలని, పనిప్రదేశాల్లో గానీ, బహిరంగ ప్రదేశాల్లో గాపీ మరి ఎక్కడైనా మహిళలపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించాలని, తీర్మానాలను చేశారు. ఈ కన్వెన్షన్‌లో జాతీయ జెండాను యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్-ఎస్.నాయుడు, ఎస్‌టిఎఫ్ఐ జెండాను ఆ సంఘం సహాధ్యక్షులు సంయుక్త ఎగురవేశారు. యుటిఎఫ్ కార్యదర్శి నాగమణి, బి.సుభాషిని, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.శ్రీదేవి, డి.నిర్మల, కే.విజయ్ గౌరి, మాజీ రాష్ట్ర కార్యదర్శిలు జయప్రద, ఎస్ఎస్ నాగమణి, లీల, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాలరెడ్డి, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి జివి.రమణ యూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కోమ్మోజు శ్రీనివాసరావు, యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి బి.లక్షిరాజ, ప్రరణల విభాగం చైర్మన్ ఎం.హనుమంతరావు, ఉపాధ్యాయురాళ్లు, మహిళలు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు తక్షణమే తగ్గించాలి !

వామపక్ష నాయకుల నిరసన



నిరసన తెలుపుతున్న వామపక్ష నాయకులు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: రాష్ట్రంలో విద్యుత్ బిల్లులు చూడగానే ప్రజలకు షాక్ కొడుతుందని వామపక్ష పార్టీ నాయకులు విమర్శించారు. వామపక్ష పార్టీలు రాష్ట్ర సమితి పిలుపు మేరకు కరెంటు ఛార్జీల పెంపును నిరసిస్తూ ప్రజాపోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే ఆదివారం తిరుపతి బాబూ జగజ్జీవన్ రావు పార్క్, ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్‌లో మార్నింగ్ వాకర్స్‌కు ఉదయం 6 గంటలకు వామపక్షపార్టీల ఆధ్వర్యంలో కరపత్రాలు పంచిపెట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.వెంకటరత్నం మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మోడీ ప్రభుత్వం ఆదేశాల మేరకు కార్పొరేట్ శక్తులకు అమ్ముడుపోయి నాలుగు సంవత్సరాలలో ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని దుయ్యబట్టారు. పెరిగిన విద్యుత్ బిల్లులతో జనం గుగ్గోలు పెడుతున్నారని, విద్యుత్ వాడకపోయినా కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు, ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో బిల్లులిచ్చి ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తామని నమ్మబలికి ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా నాలుగేళ్లలో 25వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం మోపి వసూలు చేశారని తెలిపారు. ఆదాని కంపెనీకి కోట్ల రూపాయలు సమకూర్చడానికి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు మోటార్లకు మీటర్ల బిగించే కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో మీటర్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదాని కంపెనీకి రెడ్ కార్పొరేట్ పరిచి రైతు మోటార్లకు మీటర్ల బిగించడమే కాకుండా, ఇళ్లకు కూడా స్మార్ట్ మీటర్లు బిగించాలని ఆ కాంట్రాక్ట్ కూడా ఆదాని కంపెనీకే ఇచ్చారని తెలిపారు. స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రజలపై మరింత భారం మోపి విద్యుత్ ఛార్జీలు వసూలు చేస్తారని అన్నారు. 2024లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి విద్యుత్ ఉద్యమంతో కచ్చితంగా బుద్ధి చెప్తామని పిలుపునిచ్చారు. సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రహ్మణ్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు జయచంద్ర, మాధవ్, వేణు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కె.రాధాకష్ణ, నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, నగర కార్యవర్గ సభ్యులు ఎన్‌డి.రవి, ఎన్.శివ, కేవైరాజా, పద్మనాభరెడ్డి, రామకష్ణ, సిపిఐ (ఎంఎల్) జిల్లా నాయకులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తిరుపతికి చేరుకున్న ఇండియన్ నౌకా దళం కార్ల ర్యాలీ

ప్రజాశక్తి - క్యాంపస్: దేశరక్షణ వ్యవస్థ గురించి ప్రజల్లోనూ యువతలోనూ అవగాహనను పెంపొందించే లక్ష్యంతో ఎన్‌సిసి ఆధ్వర్యంలో దేశవ్యాప్తగా కారు జాతా చేపట్టారు. ఈ కారు జాతకు తిరుపతి ఎన్‌సిసినగర్‌లో ఎన్‌సిసి అధికారులు క్యాడేట్లు ఘనస్వాగతం పలికారు. విశాఖపట్నం నుంచి ప్రారంభమైన ఈ కారు ర్యాలీ రెండు విభాగాలుగా దేశవ్యాప్తంగా తిరిగి చివరికి కన్యాకుమారికి ఒక దళం, రెండవ దళం విశాఖపట్నం నుంచి ఒడిస్సా భువనేశ్వర్ మీదుగా అరుణాచల్‌ప్రదేశ్లోని డిబ్రుగాకు చేరుకుంటుందన్నారు. ఈసందర్భంగా ఏపీ నేవీ వింగ్ కమాండర్ నేవీలెఫ్ట్ నేంట్ నేవీ కమాండర్ దీపక్ యాదవ్ మాట్లాడుతూ ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా సౌజన్యంతో దేశ రక్షణ వ్యవస్థపై ప్రజల్లోనూ యువతలోనూ చైతన్యాన్ని కలిగించే లక్ష్యంతో ఈ ర్యాలీ చేపట్టామన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాలు కలయతిరిగి లక్ష్యాన్ని చేరుకుంటామని చెప్పారు. దేశవ్యాప్తంగా చేపడుతున్న ఈ కారు జాతకు ఎన్‌సిసి క్యాడేట్ల నుంచి విశేష స్పందన లభిస్తుందని చెప్పారు. నేవీ వ్యవస్థలోపై ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీని తూర్పు పరిసర ప్రాంతాల్లో నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్‌సిసి అధికారులు తిరుపతి గ్రూప్ కమాండర్ యోగేష్, పశు వైద్యవర్సిటీ ఎన్సిసి వింగ్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రకాష్, సిబ్బంది బషీర్ పాల్గొన్నారు.

ఈసీ ఇవ్వాలంటే ఈజీ కాదు..

- జిల్లాలో వినియోగదారులు ఇక్కట్లు
- కొరవడిన పర్యవేక్షణ
- డిజిటల్ విధానం అందుబాటులో ఉన్నా తప్పని తిప్పలు



ప్రజాశక్తి- తిరుపతిటౌన్: స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ ఆస్తుల కొనుగోలు, వాటి వివరాలు తెలుసుకోవడానికి ఈసీ అంత్యంత కీలకం. ఈసీ ద్వారా వివరాలు తెలుసుకున్న తర్వాతే ఎవరైనా ఆస్తులు కొనడం, అమ్మడం, ఇతర ఆర్థిక సంస్థల నుంచి రుణాలు పొందేందుకు వీలు ఉంటుంది. అటువంటి కీలకమైన ఈసీ పొందేందుకు స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో ఓ ప్రత్యేక వ్యవస్థనే ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈసీ ద్వారా ప్రజల ఆస్తుల వివరాలు మరింత లోతుగా తెలుసుకునేందుకు ఏకంగా డిజిటల్ వ్యవస్థను ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ వ్యవస్థ ద్వారా ఈసీ ఆడిగిన 10 నిముషాల్లో సేవాలుపొందేలా ఈస్టాంపింగ్ విధానం అమల్లోకి తెచ్చింది. కానీ అటువంటి వ్యవస్థను ప్రభుత్వం అందుబాటులో తెచ్చిన తిరుపతి జిల్లాలో ఉన్న పలు సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఈసీ ఇవ్వాలంటే చుక్కలు కనబడుతున్నాయి.

తిరుపతి జిల్లా సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఈసీ ఇవ్వాలంటే చుక్కలు కనబడుతున్నాయని వినియోదారులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ పనిచేసే అధికారులు, సిబ్బంది ఈసీ ఇవ్వడానికి ఇబ్బందులు గురి చేస్తున్నారని, ఈసీ తీసుకోవాలంటే కనీస నాలుగు, ఐదు రోజులు సమయం పడుతుందని ప్రజలు చెబుతున్నారు. ఈసీ ఎందుకు ఆలస్యం అవుతుందని అధికారులను ప్రశ్నిస్తే సర్వర్ సమస్య పేరు చెప్పి తప్పించుకుంటురని విమర్శలు ఉన్నాయి. తిరుపతి జిల్లా రిజిస్ట్రేషన్ పరిధిలో రేణిగుంట, శ్రీకాళహస్తి లాంటి కార్యాలయంలో ఈసీ కోసం దరఖాస్తు ఉదయం చేసుకుంటే సాయంత్రానికి ఇస్తున్నారని, తిరుపతి జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఎందుకు సమయం పడుతుందని ప్రశ్నిస్తున్నారు. తిరుపతి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఈసీ కోసం ఇబ్బందులు పడుతున్న సంబంధింత క్లర్కు ఏమి చేస్తున్నారని వినియోగదారులు అంటున్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు ఎందుకు సూపర్‌వైజర్ చేయడం లేదని ప్రశ్నలు ఉత్పనమవతున్నాయి. కానీ సంబంధిత క్లర్కుని ఎప్పుడు అడిగిన సర్వర్లు పనిచేయడం లేదని సమాధానం దాటవేస్తున్నారు. వాస్తవానికి మార్కెట్ వాల్యు సర్టిఫిట్ ఇచ్చేందుకు పది నిముషాలు పడుతుంది. ఐదు రోజులు తరువాత రమ్మని చెప్పడం తమకు ఇబ్బందిగా ఉంటుందని వినియోగదారులు వాపోతున్నారు. ఈసీ కోసం ఉదయం దరఖాస్తు చేస్తే గంటలోపు గతంలో ఇచ్చేవారని, ఇపుడు సర్వర్ సమస్య చెప్పి ఎక్కువ సమయం తీసుకోవడం వల్ల వినియోగదారులు అవస్థలు వర్ణతీతంగా మారింది. ఈ విషయమై జిల్లా రిజిస్ట్రేషన్ అధికార్లు దృష్టికి తీసుకుపోయిన సమస్య మాత్రం ఆలానే ఉందని వినియోగదారులు వాపోతున్నారు. ఇప్పటికైయిన ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని ఈసీ తర్వగా ఇచ్చేవిధంగా చూడాలని దానివల్ల తమకు ఇబ్బందులు తగ్గుతాయని వారు అంటున్నారు.

శ్రీకాళహస్తి ఆలయం మాస్టర్ ప్లాన్ సిద్ధం

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

దక్షిణ కైలాసగిరి ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి ఆలయం మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది.. రూ.300 కోట్లతో అభివద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ద్రోణ కన్సల్టెన్సీ సంస్థ తయారు చేసిన డిజైన్ల మేరకు చేపట్టాల్సిన రూ. 300 కోట్ల మాస్టర్ ప్లాన్ పనులను మూడు దశల్లో పూర్తి చేసేలా ప్రభుత్వ ఆమోదం కోసం ప్రతిపాదనలు పంపింది. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని ముక్కంటి క్షేత్రం దక్షిణ కాశీగా వీరాజిల్లుతోంది. సాధారణ రోజుల్లో 25 వేల నుంచి 30 వేల వరకు రద్దీ రోజుల్లో 40 వేలకుపైగా భక్తులు వాయు లింగేశ్వరుడి దర్శనానికి వస్తుండడంతో శ్రీకాళహస్తి దేవస్థానంలో మాస్టర్ ప్లాన్ అమలు అనివార్యమైంది. ఈ మేరకు 2018లోనే మాస్టర్ ప్లాన్ అమలు కోసం భూసేకరణ జరిగింది. దాదాపు రూ.100కోట్లకుపైగా పరిహారం చెల్లించి భూసేకరణ కూడా పూర్తి చేసినా ఎలాంటి నిర్మాణ పనులు చేపట్ట లేదు.

కోర్టు కేసులు అధిగమించి..

అప్పట్లో కొన్ని కోర్టు కేసులతో భూసేకరణకు సంబంధించి నిర్మాణాల కూల్చివేత ఆగిపోయింది. ఈనేపథ్యంలోనే స్థానిక నేతలు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, పాలకమండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాస్ ప్రత్యేక చొరవ చూపారు. సీఎం జగన్‌ను కలిసి శ్రీకాళహస్తి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలు విషయాన్ని దష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు హామీ పొందిన పాలకమండలి అధ్యక్షుడు అంజూరి శ్రీనివాస్ మూడు దశల్లో మాస్టర్ ప్లాన్ పనులు చేపట్టేలా దేవాదాయశాఖ నుంచి అనుమతి పొందేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు.


మొదటిదశలో రెండు భారీ భవన నిర్మాణాలను చేపట్టేలా నిర్ణయం తీసుకున్నారు. గాలిగోపురం నుంచి జల వినాయకుడి ఆలయం వరకు రెండతస్తుల భవనం, అక్కడి నుంచి నాలుగో నంబర్ గేటు వరకు ఆలయం చుట్టూ భవన నిర్మాణం జరిగేలా చర్యలు చేపట్టారు. ఇప్పటికే రూ.105 కోట్లతో ఆరేళ్ల క్రితమే భూసేకరణ పూర్తి చేసిన దేవస్థానం మరో పది రోజుల్లో మొదటి దశ మాస్టర్ ప్లాన్ పనులు ప్రారంభించేందుకు సిద్ధమైంది. మొదటి దశలో క్యూ కాంప్లెక్స్ లు, సర్ప దోష మండపాలు, దూర్జటి కళా మండపం నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు చెప్పారు. రెండో దశలో స్వర్ణముఖి ప్రక్షాళన స్నాన ఘట్టాలు, మూడో దశలో భరద్వాజ తీర్థం, అతిథి గ్రహాల నిర్మాణ పనులు చేపట్టనున్న ఆలయ పాలకమండలి చైర్మన్ అంజూరు శ్రీనివాస్ స్పష్టం చేశారు.

మొదటి దశలో..

మొదటి భవనంలో రెండు అంతస్తుల నిర్మాణాలు ఉండగా 330 మీటర్ల పొడవుతో రెండు వైపులా గాలి వెలుతురు ఉండేలా ఓపెన్ క్యూ కాంప్లెక్స్‌లు ఉండేలా నిర్మాణాలు జరగబోతున్నాయి. ఉచిత దర్శనం, రూ.50, రూ.200 టికెట్లు తీసుకున్న భక్తులు దాదాపు 15వేల మంది వరకు మూడు గంటల సమయంలో స్వామి అమ్మవారిని దర్శించుకునేలా క్యూకాంప్లెక్స్ నిర్మాణం మాస్టర్ ప్లాన్ అమల్లో భాగంగా జరగనుంది. ఒక్కో భక్తునికి ఆరు చదరపు అడుగుల విస్తీర్ణం ఉండేలా ఆలయంలోకి వెళ్లి వచ్చేలా క్యూ లైన్లను ఏర్పాటు చేయనున్నారు.

రెండవ దశలో..

రెండో భవనం నిర్మాణంలో మూడో నంబర్ గేట్ నుంచి నాలుగో నంబర్ గేట్ వరకు 170 మీటర్ల పొడవుతో రెండంతస్తుల భవనం నిర్మాణం జరగబోతోంది. మొదటి అంతస్తు ఓపెన్ హాల్. వీఐపీలు భక్తులు నేరుగా నాలుగో నంబర్ గేట్ నుంచి వెళ్లి దర్శనం చేసుకునేలా క్యూలైన్ ఏర్పాటు చేస్తున్నారు. ఇక రెండు మూడు దశల్లో స్వర్ణముఖి నది ప్రక్షాళన, స్నాన ఘట్టాలు, భరద్వాజ తీర్థం బ్యూటిఫికేషన్ లాంటి పనులతో మాస్టర్ ప్లాన్ పనులు పూర్తి కానున్నాయి.



ఆర్డీవోపై అసత్య ఆరోపణలు తగవు

- ఫ్యాక్టరీల నుండి సిఎస్ఆర్ నిధులు ఆర్డీవో తీసుకొచ్చినట్టు నిరూపిస్తారా?
- గ్రావెల్ మాఫియా వద్ద ఆర్డీవో డబ్బులు వసూళ్లు చేసినట్లు నిరూపిస్తారా..
- ఆధారాలు చూపకుండా సీఎంకు ఫిర్యాదు చేస్తారా
- ఎమ్మెల్యేపై మాజీ ఎంపీటీసీ తిరుమూర్ అశోక్ ధ్వజం

ప్రజాశక్తి -చిట్టమూరు: అభివృద్ధి చేసే గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ పై ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు చేస్తున్న అసత్య ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు చిట్టమూరు మండలం యువ నేత, మల్లాం మాజీ ఎంపీటీసీ తిరుమూర్ అశోక్ ధ్వజ మెత్తారు. శనివారం ఆయన విలేకరుల సమావేశం లోమాట్లాడుతూ ఆర్డీవో కిరణ్ కుమార్ గుడూరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి ప్రజా సంక్షేమకార్యక్రమాలు నచ్చకే రాజకీయ దురుద్దేశంతో ఆయనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఫలితాలు అందరికీ చేరవేయడం, అవినీతిని, అక్రమ రవాణాలను అడ్డుకోవడం నేరమా? అని తెలిపారు.అభివృద్ధి చేసే అధికారులన్నా నీతి నిజాయితీగా పనిచేసే అధికారులన్నా ఆయనకు నచ్చదన్నారు. గతంలో కూడా గూడూరు సబ్ కలెక్టర్ గా పని చేసిన రోనంకి గోపాలకృష్ణను ఈ విధంగానే ఇబ్బంది పెట్టి ట్రాన్స్ఫర్ చేయించారని గుర్తు చేశారు. ఎవరు అవినీతి చేస్తున్నారో ఎవరు అభివృద్ధి చేస్తున్నారో గూడూరు నియోజకవర్గ ప్రజలు అంతా గమని స్తున్నా రని, ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 'ఆర్డీవో పై అసత్య ఆరోపణలు తగవు, అసలు ఏ ఫ్యాక్టరీల నుండి సిఎస్ ఆర్ నిధులు ఆర్డీవో తీసుకొచ్చినట్లు నిరూపిస్తారా? నిరూపించకుండా ఎలా ఆరోపణలు చేస్తారు?' అని అగ్రహం వ్యక్తం చేశారు. ఏ హోటల్ నుండి డబ్బులు తీసుకున్నారో నిరూపించాలన్నారు. గ్రావెల్ మాఫియా వద్ద ఆర్డీవో డబ్బులు వసూళ్లు చేసినట్లు నిరూపించాలని, ఆధారాలు చూపకుండా సిఎంకు ఫిర్యాదు చేయడం తగదన్నారు. ఆధారాలు చూపకుండా ప్రెస్ మీట్ లు పెట్టి విమర్శలు, అసత్యపు ఆరోపణలు చేయడం తగదన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -ఏర్పేడు: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉండాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వైసిపి నాయకులు సూచించారు. జగనన్న ఆరోగ్య సర్వేను సర్పంచ్ మోహన ప్రియ ఆధ్వర్యంలో ఎండి పుత్తూరు లో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకువెళ్లి ప్రతి ఒక్కరూ సద్విని చేసుకునేలా సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అత్యవసర వైద్యసేవలు వైద్యశాలలకు పంపి ఆరోగ్యశ్రీ ద్వారా అందిస్తారన్నారు. ఈ సర్వేలో ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకుని మీ ఆరోగ్య సమస్యలను వివరంగా తెలిపి తగిన వైద్య సలహాలు పొందాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ పి దివ్య, ఏఎన్ఎం లలిత, ఆశా కార్యకర్త సునీత, వాలంటీరు రవి పాల్గొన్నారు.

జెవివి ఆధ్వర్యంలో కూరగాయలు, గుడ్లు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : గూడూరు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆదివారం గూడూరు పట్టణంలోని గాంధీ స్మారక పాఠశాలలో కూరగాయలు , గుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా జెవివి ప్రధాన కార్యదర్శి నాగరాజు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత్ పెట్రోలియం సుపరింటెండెంట్ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెవివి సమాజానికి ఎన్నో మంచి సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ సేవా కార్యక్రమానికి తాను భాగస్వామ్యం అయినందుకు సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరించిన నాగరాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో జెవివి అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, చెంచునారాయణ, పురుషోత్తమ రావు, గుర్రం విజయ్ బాబు, రాధయ్య, కటకం శ్రీను, నక్కా గోపి, సుబ్రహ్మణ్యం, సుధీర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి రోజుకు ఏడు గంటలు విద్యుత్: ఏఈ

ప్రజాశక్తి -సత్యవేడు, బిఎన్ కండ్రిగ: ఇకపై వ్యవసాయ రంగానికి రోజుకు 7 గంటలు పాటు విద్యుత్ సరఫరా ఉంటుందని సత్యవేడు విద్యుత్ శాఖ ఏఈ విజయ్ వెంకటేష్, బిఎన్ కండ్రిగ విద్యుత్ శాఖ ఏఈ పుణ్యకోటి పేర్కొన్నారు. వ్యవసాయ మోటార్లకు ఏడు గంటలు విద్యుత్ సరఫరాలో ఆయా సబ్ స్టేషన్ ఫీడర్ల అనుసరించి ఎ గ్రూపు, బి గ్రూప్ రెండు విధాలుగా అమలు అవుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే ఎ గ్రూపులో వారం పాటు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. బి గ్రూపునకు ఉదయం 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకు వ్యవసాయ మోటార్లకు నిరంతర విద్యుత్తు సరఫరా అవుతుందని ఆయన వివరించారు. ఒక వారం ఎ గ్రూపు, మరోవారం బి గ్రూప్ పద్ధతిలో విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. వ్యవసాయ రైతులు దీన్ని గమనించి అందుకు అనుగుణంగా సాగు చేస్తున్న పంటలకు నీరు పారేలా చూసుకోవాలన్నారు. గతంలో వ్యవసాయానికి 9 గంటల పాటు ఇస్తున్న విద్యుత్ సరఫరా వినియోగం, డిమాండు పెరిగిన నేపథ్యంలో విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు రెండు గంటల పాటు తగ్గిస్తూ విద్యుత్ సరఫరా వేళల్లో మార్పులు చేశారన్నారు.

గాలి భానుప్రకాష్‌కు పరామర్శల వెల్లువ



గాలి భానుప్రకాష్‌ను పరామర్శిస్తున్న టిడిపి, జనసేన నాయకులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వైసిపిదాడికి గురైన టిడిపి నగరి నియోజకవర్గ నాయకులు గాలి భానుప్రకాష్‌కు పరా మర్శలు వెల్లు వెత్తు తున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నగరి నియోజకవర్గం నుంచే కాక చంద్రగిరి, గంగాధర నెల్లూరు, సత్యవేడు, శ్రీకాళహస్తి, తిరుపతి, పూతల పట్టు నియోజకవర్గం నుంచి టీడీపీ కుటుంబసభ్యులు, అభిమానులు, చిత్తూరు, తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు పులివర్తి నాని, జి.నరసింహ యాదవ్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే ఎం సుగుణమ్మ, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు, పీఏసీ సభ్యులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ సహ పలువురు నాయకులు గాలి భానుప్రకాష్‌కి సంఘీభావం తెలిపారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చరవాణి ద్వారా పరామర్శించారు. మాజీ మంత్రి ఎన్ అమరనాథ రెడ్డి సామాజిక మాధ్యమాల ద్వారా దాడిని ఖండించారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన



రక్తదాన శిబిరంలో పాల్గొన్న దాతలు

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆదివారం ఏర్పా టు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వైసీపీ జేసిఎస్ మండల కన్వీనర్ చిన్న మాట్లాడుతూ బెటర్ ఎడ్యుకేషన్ ఫర్ పూర్ చిల్డ్రన్స్ ఫౌండేషన్ సంస్థల ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రియాజ్‌ను అభినందించారు. ఎక్కడో మారుమూల ప్రాంతంలో జన్మించి మధ్యతరగతి కుటుంబంలో ఎన్నో కష్టాలు పడి చదువుకుని దేశంలోనే అత్యుత్తమమైన రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన కలాం జీవితమే ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ఆయన దేశానికి చేసిన సేవలు వెలకట్టలేని వని నేటి యువత ఆయన మార్గంలో పయనించాలని కోరారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి మండలంలోని యువకులను ఈ బృహత్తర సేవలో భాగస్వాములు చేయడం ఏంతో సంతోషకర విషయమన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న పాండురు ఉపసర్పంచ్ మహేంద్ర, టిడిపి నాయకులు నవాబ్, సిఐటియూ కన్వీనర్ బాషా, సంస్థ సభ్యులు అబ్దుల్, రియాజ్, అబ్దుల్లా, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మధు, దాతలు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : లయన్స్ క్లబ్ గూడూరు వైజెపి సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పౌష్టికాహారం , దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా క్లబ్ అధ్యక్షులు ఎస్ఎల్ఎన్ స్వామి వ్యవహరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో క్రమం తప్పకుండా సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. యువత సేవా కార్యక్రమాల పై మొగ్గు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గోపీనాథ్ రెడ్డి, ఫాస్ట్ రీజినల్ చైర్మన్ ఆర్‌విరావు, మాజీ ప్రసిడెంట్ రవీందర్ రెడ్డి , పాస్ట్ జోన్ చైర్మన్ మురళి నాయుడు, పసుపులేటి ప్రసాద్, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి జీవకోనలోని విశ్వం హైస్కూల్ ప్రాంగణంలో రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ 23 పోటీలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, డాలర్స్ గ్రూపు అధినేత దివాకర్ రెడ్డి, విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్ విశ్వచందన్ రెడ్డి, తిరుపతి జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీధర్, కరాటే సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం విజయన్, క్యాండోర్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగశ్వేత, ఒలింపిక్ సంఘం కోశాధికారి సాయికుమార్ పాల్గొన్నారని టోర్నమెంట్ నిర్వాహకులు రత్నాకర్, వెంకటేష్ తెలిపారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పరిమితికి మించి మనం తీసుకునే ఆహారం విషంలా పని చేసి తద్వారా లేనిపోని జబ్బులు మన శరీరం లోకి ప్రవేశిస్తాయని, మనదేశంలో గతంలో నలభై సంవత్సరాలు దాటిన వారికే సుగర్ జబ్బు వచ్చేదని, అది ఇప్పుడు చిన్న వయసులోనే వస్తోందన్నారు. సమతుల ఆహారం తీసుకుని సరైన వ్యాయామం చేయ డం ద్వారా ఎటు వంటి అనారోగ్య సమ స్యలు రావని, తద్వారా ఆరోగ్యకరమైన సమాజం మనం చూడ వచ్చునని తెలి పారు. ముఖ్య అతిథి డాలర్స్ గ్రూపు అధినేత దివాకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు ఆత్మరక్షణ కోసం మాత్రమే కాకుండా క్రమశిక్షణ కోసం తప్పకుండా కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని, ఇలాంటి క్రీడా పోటీలకు సహాయం చేయడానికి తమ డాలర్స్ సంస్థ ముందుం టుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి దాదాపు మూడు వందల మంది క్రీడాకారులు, కరాటే శిక్షకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు మెరుగైన వైద్యసేవలు అందించాలి: మాజీ ఎంపీ



నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి -నాయుడుపేట: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం అందించాలని మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ టిడిపి నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కందల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మేము సైతం బాబు కోసంను నాయుడుపేట పట్టణంలోని 95వ బూతు జువ్వలపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని తక్షణమే విడుదల చేయాలని అలాగే మెరుగైన వైద్య సేవ కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో చేర్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట పట్టణ ప్రధాన కార్యదర్శి నానా బాల సుబ్బారావు, తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి బిరదవాడ నారాయణ,గూడూరు సుధీర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మొండెం బాబు, నాయుడుపేట పట్టణ కార్యదర్శి మల్లాం రవి, టిడిపి నాయకులు మైలారి రాజశేఖర్, శ్రీపతి బాబు, పసల గంగా ప్రసాద్, గుంటూరు లక్ష్మయ్య, అవధానం సుధీర్, అనేక మంది పార్టీ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ ఆదేశాల మేరకు న్యాయానికి సంకెళ్ల పేరిట పుత్తూరు మున్సి పాలిటీ పరిధిలోని గేటు పుత్తూరులో టిడిపి కుటుంబ సభ్యులు చేతికి రిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ డిఎస్‌గణేష్, పుత్తూరు పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్‌ధనపాల్, 4 వ వార్డు కౌన్సిలర్ కేశవాచారి, రాష్ట్ర బీసీ సాధికార సమితి సభ్యులు ఎంవి అన్బు, తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్ డిజి ధనపాల్, ముస్లిం మైనారిటీ నాయకులు నబీ మస్తాన్, ఐటీసీ రఫీ, పట్టణ తెలుగు యువత ప్రధానకార్యదర్శి మోహన్ రాయల్, టీడీపీ సీనియర్ నాయకులు సొరకాయలరాజు, పి.మోహన్, కేశవ, వేలు, సోము, పాండు, బాలకృష్ణ, యువత సభ్యులు యుగంధర్, రాజేంద్ర, క్రిష్ణ, నటరాజ్, ఆకాష్, విజయ్, జిత్తు పాల్గొన్నారు.

ఒక్కశాతం కాదు.. ఐదుశాతం నిధులివ్వాలి: చిట్టిబాబు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుమల తిరుపతి దేవస్థానం వార్షిక బడ్జెట్ నుండి తిరుపతి అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ కోసం ఒక్క శాతం కాకుండా ఐదు శాతం నిధులు ఇవ్వాలని పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేరు చిట్టిబాబు ఒక ప్రకటనలో కోరారు. టీటీడీ ధర్మకర్తల మండలి తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్‌గా స్వాగతిస్తున్నామని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఐదు శాతం నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఇప్పుడు తీసుకున్న అభివృద్ధి నిధుల నిర్ణయాన్ని మార్పు చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తిరుపతి అభివృద్ధికి అవరోధాలుగా బిజేపీ మారిందని, టిటిడి ఉద్యోగస్తులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటే బిజెపి నాయకులు కోర్టుకెళ్లడం, ఇప్పుడు తిరుపతి అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ కోసం వార్షిక బడ్జెట్లో ఒక శాతం నిధులు కేటా యించాలని తీసుకున్న నిర్ణయాన్ని కూడా వ్యతిరేకిస్తూ రోడ్లెక్కి నిరసన చేయడం అభివృద్ధి నిరోధకులుగా ప్రజలు వారిని చూస్తున్నారన్నారు. తిరుపతిలో సౌకర్యాలు ఏర్పాటు అయితే తిరుపతి నుండి తిరుమలకు వెళ్లే శ్రీవారి భక్తులు గాని యాత్రికులు గానీ ఎంతో సంతోషంగా శ్రీవారిని దర్శించుకుని వెను తిరుగుతారని, అలా కాకుండా తిరుపతిలోనే సౌకర్యాలు లేకపోతే తిరుపతికి వచ్చే యాత్రికుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. టిటిడిలో పనిచేస్తూ రిటైర్ అయిన ఉద్యోగులకు కూడా స్థలాలు త్వరగా ఇవ్వాలని ధర్మకర్తల మండల కి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

ఉషోదయ ఫౌండేషన్ ద్వారా జాతీయ కవి సమ్మేళనం

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: స్థానిక భాకరాపేటకు చెందిన రచయిత్రి డాక్టరు ధనాశి ఉషారాణి ఆద్వర్యంలో భాకరాపేటలో నిర్వహించిన ఉషోదయ ఫౌండేషన్ సాహితీ సేవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నుండి కవులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో బోయి భీమన్న అవార్డులను , ఉషోదయ ఫౌండేషన్ సాహితీ సేవ అవార్డులను వివిధ రంగాల్లో సేవ చేసిన విశిష్ట వ్యక్తులకు అందించారు. ఇందులో ఉషోదయ ఫౌండేషన్ సాహితీ సేవ అవార్డులను 100 మందికి వివిధ రంగాల్లోని వారికి ప్రదానం చేసింది. ముఖ్య అతిథులుగా ఆదికవి నన్నయ్య, విశ్వవిద్యాలయ అధిపతి తరపట్ల సత్యనారాయణ , ప్రొఫెసర్ బుజ్జి ,మార్జియాన పోఫెసర్, తిరుపతి షీ టీమ్ ఆఫీసర్ సుమతీ , మెడికో బ్రాడ్ సి ఈ ఓ డా. రామ్ ,డైరెక్టర్ సంగీత, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఫాస్టర్ సైలెస్ ,ఉషోదయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. ధనాశి ఉషారాణి , రామచంద్రయ్య వరప్రసాద్ రోహిల కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. నిర్వహించారు. సాహితీ చరిత్రలో ఓ మైలురాయిగా ఈ కార్యక్రమం నిలుస్తుందని, నిర్వహించిన రచయిత్రి



ఉషారాణిని పెద్దలు అభినందించారు.

గొడుగుచింతకు బోయి భీమన్న పురస్కారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత గొడుగుచింత గోవిందయ్యకు ప్రతిష్టాత్మక పద్మశ్రీ బోయి భీమన్న పురస్కారాన్ని అందుకున్నారు. తిరుపతి జిల్లా బాకరాపేటలో ఆదివారం ఉషోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పద్మశ్రీ డాక్టర్ బోయి భీమన్న విశిష్ట సాహిత్య కృషి పై జాతీయ కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో 'గొడుగుచింత గోవిందయ్య పాల్గొని ప్రదర్శన కనబరిచారు. అనంతరం గోవిందయ్యకు ప్రతిష్టాత్మక బోయి భీమన్న పురస్కారం అందజేశారు.

గిడ్డకింద మాణిక్యంకు బోయి భీమన్న జాతీయ పురస్కారం



కవి మాణిక్యంకు బోయి భీమన్న జాతీయ పురస్కారం అందిస్తున్న ఉషోదయఫౌండేషన్ ప్రతినిధులు

ప్రజాశక్తి - పిచ్చాటూరు: తిరుపతి జిల్లా లోని నారాయణవనం మండలం బ్రాహ్మణ తాంగల్‌కి చెందిన గిడ్డకింద మాణిక్యం కు ఉత్తమ కవితా విభాగంలో ఉత్తమ కవిగా బోయి భీమన్న జాతీయ స్మారక పురస్కారంతో ఉషోదయ ఫౌండేషన్ తిరుపతి వారు సత్కరించారు. జాతీయ స్థాయిలో జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొని తన కవితలను చదివి వినిపించారు. సామాజిక స్పృహతో వ్యాసం, కథ, సమీక్ష , వచన కవిత రచన వంటి బహుళ ప్రక్రియల్లో సాహితీ సేవ చేస్తున్న మాణిక్యంకు ఉత్తమ కవి అవార్డుకు ఎంపిక చేశారని ఉషోదయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టరు ధనాశీ ఉషారాణి తెలిపారు. అవార్డు అందుకోవటం చాలా సంతోషంగా ఉందని మాణిక్యం తెలిపారు. భవిష్యత్తులో మరింత సాహితీ రచనకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఘనంగా దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు మండలం చిందేపల్లిలో పార్వతి సమేత సిద్దేశ్వర స్వామి దేవాలయంలో దసరా నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు ఆలయ ధర్మకర్త గంగలపూడి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆలయ వేద పండితులు సాయి శర్మ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గంగలపూడి గిరిధర్ రెడ్డి, కుటుంబ సభ్యులు, చిందేపల్లి గ్రామస్తులు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

తిరుపతి నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా యార్లపల్లి గోపి



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షులుగా యార్లపల్లి గోపిని నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఢిల్లీలోని ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖార్గే ఆదేశాలను అనుసరించి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ తిరుపతి నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా యార్లపల్లి గోపిని నియమించారు. ఈ సందర్భంగా యార్లపల్లి గోపి మాట్లాడుతూ తాను 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ కోసం పని చేశానని, మొదట 1993 ఎన్ఎస్‌యుఐ యువజన కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా, కోపరేటివ్ బ్యాంక్ నెంబర్, పిసిసి కార్యదర్శిగా పని చేశానని దీన్ని గుర్తించిన ఏఐసీసీ తనను తిరుపతి నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమించిందని తెలిపారు. ఈ పదవి తనకు రావడానికి కృషిచేసిన మాజీ కేంద్ర మంత్రి, తిరుపతి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ చింతా మోహన్‌కి, పీసీసీ అధ్యక్షులు రుద్రరాజుకి తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తాను కాంగ్రెస్ అభివృద్ధికి తన వంతు కృషి చేసి 2024 లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావటమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: PILER
I.A. No. 444 of 2022, O.S.No. 124 of 2022

P. Subhakar Reddy ......Petitioner/Plaintiff
Vs.
K. Geethanjali & others .....Respondents/Defendants

I.A. NOTICE TO THE RESPONDENTS No. 4,5,6, & 7

To
4. Bheema Bhaskar Reddy, S/o.B. Balarami Reddy, residing at D.No.3/52/1, Thummalagunta Village and Post, Tirupati Rural Mandal, Chittoor District.
5. Kuppi Reddy Bhaskar Reddy, S/o. K. Nadamuni Reddy, residing at D.No.6-59, Church Street, Kothapeta, Chandragiri Village, Post and Mandal, Chittoor District.
6. Chinnaguruvagari Chandra Mouli Reddy, S/o. Late Chinna Guruvagari Venkat Reddy, residing at D.No.22-220, Akkagarla Colony, Pathapeta, Chandragiri Village, Post and Mandal, Chittoor District.
7. Manikonda Yugandhar, S/o. Ananda Raju Manikonda, residing at Flat No.103, L.S. Nagar, Muthyalareddypalli, Tirupati, Chittoor District.

Please take notice that the above case is posted to 06.11.2023 for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your advocate at about 10.30 A.M. or else you will be put to set exparte and the case will be proceeded in your absence.
Hearing date : 06.11.2023

M. Vani, P. Muralikrishna Reddy, Advocates, Tirupati.

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: PILER
O.S.No. 124 of 2022

P. Subhakar Reddy ......Plaintiff
Vs.
K. Geethanjali & others .....Defendants

SUIT SUMMONS TO THE DEFENDANTS No. 4,5,6, & 7

To
4. Bheema Bhaskar Reddy, S/o.B. Balarami Reddy, residing at D.No.3/52/1, Thummalagunta Village and Post, Tirupati Rural Mandal, Chittoor District.
5. Kuppi Reddy Bhaskar Reddy, S/o. K. Nadamuni Reddy, residing at D.No.6-59, Church Street, Kothapeta, Chandragiri Village, Post and Mandal, Chittoor District.
6. Chinnaguruvagari Chandra Mouli Reddy, S/o. Late Chinna Guruvagari Venkat Reddy, residing at D.No.22-220, Akkagarla Colony, Pathapeta, Chandragiri Village, Post and Mandal, Chittoor District.
7. Manikonda Yugandhar, S/o. Ananda Raju Manikonda, residing at Flat No.103, L.S. Nagar, Muthyalareddypalli, Tirupati, Chittoor District.

Please take notice that the above case is posted to 06.11.2023 for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your advocate at about 10.30 A.M. or else you will be put to set exparte and the case will be proceeded in your absence.
Hearing date : 06.11.2023

M. Vani, P. Muralikrishna Reddy, Advocates, Tirupati.

ధరణి డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-పిచ్చాటూరు డిసిసి బ్యాంకు మేనేజర్ ఎం శరవణ కుమార్



మాట్లాడుతున్న డిసిసిబి బ్యాంకు మేనేజర్ శరవణకుమార్

ప్రజాశక్తి - పిచ్చా టూరు: డీసీసీ బ్యాంకు లో కొత్తగా ప్రవేశపెట్టిన ధరణి డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకావాలని డీసీసీ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ ఎం శరవణ కుమార్ కోరారు. ఆదివారం ఆయన తన బ్రాంచ్ లో విలేకరులతో మాట్లాడుతూ ధరణి డిపాజిట్ స్వీకరణ ఈ నెల 16 నుండి 31 వరకు అమలులో ఉంటుందన్నారు.ఈ పథకం ప్రత్యేకత సీనియర్ సిటిజన్స్ కు 8.5 శాతం వడ్డీ లభిస్తుందన్నారు. కనిష్ట డిపాజిట్ రూ.1000 పైబడి స్వీకరిస్తామని ఆయన తెలిపారు. ఇతర బ్యాంకుల కంటే అత్యధిక వడ్డీ పొందవచ్చని మేనేజర్ వెల్లడించారు. మీ డిపాజిట్ కు డిఐసిజిసి ఇన్సూరెన్స్ రక్షణ ఉంటుందని, ఈ అవకాశాన్ని డిపాజిట్ దారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.పూర్తి వివరాలకు తమ బ్రాంచ్ మొబైల్ నెంబర్ 9949826944 ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

తాగునీటి చేతి పంపులకు మరమ్మతులు



అధికారుల చొరవతో చేతి బోర్లకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని ఎంపీడీవో కార్యాలయం పక్కన ఉన్న ఈ బీసీ కాలనీలో చర్చి పక్కన ఉన్న మంచినీటి చేతిపంపులు 20 సంవత్సరాల క్రితం పాడైపోయి చుట్టూ పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగిపోవడంతో ప్రజాశక్తి మంచినీటి పంపును వార్త రూపంలో వెలుగులోకి తీసుకొచ్చి ఎంపీడీవో డి.వి.నరసింహారావు దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన అధికారులు శుక్రవారం బోరు చుట్టుపక్కల పిచ్చి మొక్కలు తొలగించారు. ఆ మంచినీటి పంపును, జగనన్న లేఔట్ పక్కన ఉన్న మంచినీటి బోరు పూర్తిగా నీరు రాకపోవడంతో ఎంపీడీవో డివి నరసింహారావు అనుమతితో పంచాయతీ సెక్రటరీ ఇందిరా చొరవ తీసుకొని ఆదివారం దగ్గరుండి రెండు మంచినీటి పంపులకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు. ఇందుకు కృషి చేసిన ప్రజాశక్తికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

కాపు ఉత్తమ విద్యార్థులకు లక్ష రూపాయల స్కాలర్ షిప్

పసుపులేటి హరిప్రసాద్



కార్యక్రమాన్నిప్రారంభిస్తున్న జనసేన నాయకులు హరిప్రసాద్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఉత్తమ ప్రతిభ చూపిన కాపు విద్యార్థులకు స్కాలర్ షిప్ కోసం ప్రతి ఏటా లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటిస్తున్నామని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. ఆదివారం తిరుపతిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏపీ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ సభకు హరిప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చాలా మంది కాపు విద్యార్థులు ఆర్థిక స్తోమత సరిపోక విద్యలో రాణించలేదన్నారు. తమకంటే ఎదిగిన కులాలను ప్రేరణగా తీసుకొని అభివృద్ధి చెందాలన్నారు. తమకంటే కింది స్థాయిలో ఉన్న వారికి అండగా నిలబడి ప్రోత్సహించాలని పిలుపు నిచ్చారు. విద్యా దానం చేయడం చాలా అదృష్టమని అందుకే ప్రతి ఏటా కాపు విద్యార్థుల చదువుల కోసం లక్ష రూపాయల విరాళం ఇస్తానని తెలిపారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, కాపు నేతలు ఆమంచి స్వాములు, మంగబాబు, దొరరాజు, ఫణీంద్రకుమార్, నారాయణ రావులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.

In The Court of The 1st Additional Junior Civil Judge: Tirupati
I.A.No.909/2022, O.S.No.600/2017

G.S.Abdul Salam (Died) and Others ...petitioners
Vs
S.Akbar Basha ...Respondent

Notice to the Respondent

S.Akbar Basha S/o S.Mahaboob Saheb, D.No.20-2-608, 609, Korlagunta, Maruthi Nagar, Tirupati.

Please take Notice that the petitioners filed the above petition under 22, rule 3 of CPC and it stands posted to **22.11.2023** for your appearance and fails to appear on the said date at 10.30 am., the matter will be decided in ex-parte.

M.NAGARAJU
Advocate, Tirupati

In The Court of the V Additional District Judge of Tirupati
E.P.No. 20/2014, O.S.No.114/2011

Margadarsi Chit Fund Pvt. Ltd., Tirupati Branch Rep. by its Manager/Foreman ...Decree Holder
V/s
S.Narayana Naidu & Others ...Judgement Debtors

Sale Notice to J.Dr No.9

J.Dr9) S.Pratap, S/o Late S.Narayana Naidu, D.No.3-102/11, Thummalagunta Village & Post, Tirupati Rural, CTR Dist., Now: Tirupati Dist.

Please take Sale notice that the above E.P. is posted to **02.11.2023** for your appearance before the above said Honourable Court at 10.30 A.M., either in person or through an Advocate and raise your objections if any failing which the case will be decided in your absense, as exparte.
Hearing Date: 02.11.2023

K.RAMESH BABU
Advocate, Tirupati. Cell: 94400 95932

CHIEF COURT
BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT CHENNAI
MCOP. NO. 129 OF 2023

Kuntrapaku Sadhana .....Petitioner
Vs
1. A. Krishna Yadav ....1st Respondent
2. Reliance General Insurance, Co, Ltd .....2nd Respondent

To
A. Krishna Yadav, Son of Balaram Yadav, No.1-14, Udamalapadu Village, Akkurthy, Panchayath, Guravarajupalli Post, Sri Kalahasthi Mandal, Chittoor Dt, A.P. .....1st Respondent

Take notice that the above case is posted to 29.11.2023 at 10.30am before the Hon'ble Chief Judge of Motor Accident Claims Tribunal, Chennai for your appearance either in person or through pleader without fail or otherwise the matter will be decided in your absence.

MR. L. MOHAN RAO
ADVOCATE, CHENNAI
Counsel for the Petitioner

CHIEF COURT
BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT CHENNAI
MCOP. NO. 3455 OF 2022

1. P. Suguna
2. P. Puligundla Ramesh Naidu .....Petitioners
Vs
1.Y. Raja Sekhar ....1st Respondent
2. United India Insurance, Co, Ltd ....2nd Respondent

To
Y. Raja Sekhar, Son of Y. Krishna Reddy, D.No.14-87, Old Pet Bazzar Street, Chandragiri, Chittoor, Pin - 517101 ....1st Respondent

Take notice that the above case is posted to 23.11.2023 at 10.30am before the Hon'ble Chief Judge of Motor Accident Claims Tribunal, Chennai for your appearance either in person or through pleader without fail or otherwise the matter will be decided in your absence.

Sd L. MOHAN RAO
ADVOCATE, CHENNAI
Counsel for the Petitioner

In The Court of The 10th Additional District Judge: Tirupati
A.S.No. 49/2022

P.Mahadeva Reddy ...Appellant
Vs
D.Venkatesh and others ...Respondents

Notice to the Respondent No.11 & 12

R11) Miss R.N.Sunitha D/o R.J.Raja Prasad
R12) Miss R.N. Praneethas, D/o R.J.Raja Prasad, both are residing at 11-114, Raja Garden, Tirupati - Arakkonam Road, Puttur.

Please take Notice that the above appeal is filed and against judgment and decree passed in O.S.No.15/2012 on the file of SCJ, Puttur and it stands posted to **8-11-2023** for your appearance. If you fail to appear in person or through and advocate and file your objections if any on the said date at 10.30 am., the matter will be decided in ex-parte.

M.NAGARAJU
Advocate, Tirupati

In The Court of The 10th Additional District Judge: Tirupati
A.S.No. 50/2022

P.Mahadeva Reddy ...Appellant
Vs
D.Venkatesh and others ...Respondents

Notice to the Respondent No.7

R7) Rich Annaie D/o R.J.Rajamani, D.No.11-114, Raja Garden, Tirupati - Arakkonam Road, Puttur, Chittoor District.

Please take Notice that the above appeal is filed and against judgment and decree passed in O.S.No.16/2012 on the file of SCJ, Puttur and it stands posted to **17-11-2023** for your appearance. If you fail to appear in person or through and advocate and file your objections if any on the said date at 10.30 am., the matter will be decided in ex-parte.

M.NAGARAJU
Advocate, Tirupati

In The Court of The 1st Additional Junior Civil Judge: Tirupati
I.A.No.907/2022, O.S.No.600/2017

G.S.Abdul Salam (Died) and Others ...petitioners
Vs
S.Akbar Basha ...Respondent

Notice to the Respondent

S.Akbar Basha S/o S.Mahaboob Saheb, D.No.20-2-608, 609, Korlagunta, Maruthi Nagar, Tirupati.

Please take Notice that the petitioners filed the above petition under Section 5 Limitation act and it stands posted to **22.11.2023** for your appearance and fails to appear on the said date at 10.30 am., the matter will be decided in ex-parte.

M.NAGARAJU
Advocate, Tirupati

In The Court of The 1st Additional Junior Civil Judge: Tirupati
I.A.No.908/2022, O.S.No.600/2017

G.S.Abdul Salam (Died) and Others ...petitioners
Vs
S.Akbar Basha ...Respondent

Notice to the Respondent

S.Akbar Basha S/o S.Mahaboob Saheb, D.No.20-2-608, 609, Korlagunta, Maruthi Nagar, Tirupati.

Please take Notice that the petitioners filed the above petition under 22, rule 9 of CPC and it stands posted to **22.11.2023** for your appearance and fails to appear on the said date at 10.30 am., the matter will be decided in ex-parte.

M.NAGARAJU
Advocate, Tirupati